ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 06.11.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది.
2. రాష్ట్రంలో సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
3. ప్రతిబావంతులైన విద్యార్థులకు ఆర్థిక మద్దతు ఇచ్చేందుకు పీఎం విద్యా లక్ష్మి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.
4. గోవాలో ఈ నెల 20వ తేదీన 55వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభమవుతుంది.

---------------------------

**LEAD SURVEY**

రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే ప్రారంభమైంది. ప్రజల సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచారాన్ని సేకరించే లక్ష్యంతో ఈ గణనను చేపట్టారు. ఈ సందర్భంగా దాదాపు 85 వేల మంది ఎన్యూమరేటర్లు 19 వేలకు పైగా సూపర్ వైజర్లు సర్వేలో పాల్గొని సమాచారం సేకరిస్తున్నారు.

ఇళ్లకు స్టిక్కర్ వేసి గుర్తిస్తున్నారు. మొదటి మూడు రోజుల పాటు ప్రతి ఇంటికి స్టిక్కర్ వేస్తారు. 9వ తేదీ నుంచి ఇంటింటి సమాచారం సేకరిస్తారు.

**MID DAY**

-------------------------

**ముఖ్యమంత్రి**

రాష్ట్రం లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని తెలిపారు.హైదరాబాద్ లో ఈరోజు ముఖ్యమంత్రి విద్యార్ధులతో ముఖ ముఖి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ... నాణ్యమైన విద్య లో బాగంగా తమ ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచిందని, 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసారన్నారు. దేశ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని, ఈనాటి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి ఆకంక్షించారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. అలాగే ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్నారు.

**PN**

-------------------------

**Deputy CM- press meet**

రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన కోసం తమ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే దేశ భవిష్యత్తు కు దిశ దశ చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ రోజు హైదరాబాద్ ప్రజా భవన్ లో భట్టి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుల, మత, విద్యా, వ్యాపార, వ్యవసాయం వంటి అంశాలపై సమాచార సేకరణ చేయడమే తమ ప్రభుత్వం ఉద్దేశ్యం అని చెప్పారు. ఈ సమగ్ర కుటుంబ సర్వే వలన ప్రజా సంక్షేమ పథకాల నుంచి లబ్ధిదారుల కోతవిధించడం వుండదని పేర్కొన్నారు.

**MSM/HYD**

-----------------------------

**SURVEY**

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఇంటింటి కుటుంబ సర్వేను వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రబాకర్ ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రతి కుటుబ ఆర్థిక, రాజకీయ, సామాజిక, విద్య, కుల సమాచార సేకరణ కోసం ఈ సర్వే ప్రారంభించారు. రాష్ట్ర ప్రణాళిక శాఖ ఈ సర్వేను చేపట్టింది. 1931లో చివరిగా కుల గణన జరిగిందని పొన్నం ప్రభాకర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి ఈ సర్వేను నిర్వహిస్తారు. కుటుంబ పెద్దతో సంభాషించి వివరాలు నమోదు చేస్తారు.

**MIDDAY**

------------------------------

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**

ప్రభుత్వ పథకాలు ప్రజలకు సక్రమంగా అందించడానికి, ప్రణాళికలు రూపొందించుకోవడానికి సమగ్ర సర్వే ఉపయోగపడుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేను సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని విద్యానగర్లో మంత్రి ప్రారంభించారు. విద్యానగర్లోని ఓ కుటుంబం ఇంటికి వెళ్లి వారి నుంచి వివరాలు సేకరించిన ఎన్యుమరేటర్ ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంగారెడ్డి జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే 647 గ్రామపంచాయతీలు, 8 మునిసిపాలిటీలలో సాగనుంది.

**SANGAREDDY /PTC**

--------------------------

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించి వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదికారులకు సూచించారు. ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్ పమెల సత్పతి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ ఐఏఎస్ అజయ్ యాదవ్ పరిశీలించారు.

**PTC/KRNR**

-------------------

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగా ప్రజలకు అందించడం కోసమే సమగ్ర సర్వేను చేపట్టినట్లు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి లో విప్ సమగ్ర సర్వే ప్రక్రియ ను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.

**పీటీసీ/ జగిత్యాల**

----------------------

**Bhatti –guide**

తెలంగాణలో పక్షుల వివరాల పాకెట్ గైడ్ ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు ఆవిష్కరించారు. ఇందువల్ల పర్యావరణ అవగాహన కలుగుతుంది. ఈ పుస్తకాన్ని హైదరాబాద్ బర్డింగ్ పాల్స్ కోర్ కమిటీ ఉప ముఖ్యమంత్రికి బహుకరించింది. రాష్ట్రంలో రానున్న భావితరాలకు పక్షుల పట్ల అవగాహన కల్పించేందుకు ఈ పాకెట్ గైడ్ దోహదపడుతుంది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి హైదరాబాద్ బర్డింగ్ పల్స్ కు శుభాకాంక్షలు తెలిపారు.

**PN**

----------------------

**CABINET**

ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక మద్దతు ఇచ్చేందుకు పీఎం విద్యా లక్ష్మి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. కొత్త ఢిల్లీలో ఈ రోజు జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులతో మాట్లాడుతూ... ఈ పథకం కింద ఉన్నత విద్యను అభ్యసించగోరే విద్యార్థులు ఎటువంటి హామీలు లేకుండా రుణాలు పొందగలుగుతారని వివరించారు.

**NSD**

----------------------------------

**IFFI GOA**

గోవాలో ఈ నెల 20వ తేదీన 55వ భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ప్రారంభమవుతుంది. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవంలో 18వ విడత ఫిల్మ్ బజార్ జరుగుతుంది. ఈ చిత్రోత్సవంలో 208 చిత్రాలను ప్రదర్శిస్తారని సమాచార ప్రసార శాఖ తెలియజేసింది. చిత్ర ప్రదర్శన ఈ నెల 21వ తేదీ నుంచి 28వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది.

**NSD**

---------------------------------

**TG TOURISM**

లండన్ లో ఎక్స్ ఎల్ ఎగ్జిబిషన్ హాల్ లో ప్రారంభమైన 44వ ప్రపంచ ట్రావెల్ మార్కెట్ లో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్రానికి ప్రాతినిధ్యం

వహిస్తున్నారు. ఈ సందర్భంగా పర్యాటక పరిశ్రమలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల గురించి చర్చిస్తున్నారు. మన దేశ ఇంక్రెడిబుల్ ఇండియా పెవిలియన్ ప్రారంభోత్సవంలో లండన్ లోని భారత హై కమిషనర్ విక్రమ్ దొరై స్వామి, కేంద్ర పర్యాటక శాఖ డైరెక్టర్ జనరల్ ముగ్ధా సిన్హాలతో కలిసి కృష్ణారావు పాల్గొన్నారు. జూపల్లి కృష్ణారావు వెంట రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఉన్నారు. ప్రపంచ ట్రావెల్ లో తెలంగాణ ప్రత్యేక స్టాల్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. పర్యాటక అభివృద్ధికి పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**PN**

-----------------------------

**మంచిర్యాల జిల్లా**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాయి కుంట గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్ లో ఈ ఉదయం అల్పాహారం తిని 12 మంది పదవ తరగతి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారికి వాంతులు, విరోచనాలు కాగా వెంటనే వారినీ మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.. విషయం తెలుసుకున్న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించి వారి ఆరోగ్యం పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

**పిటిసి/మంచిర్యాల**

-------------------------

**గవర్నర్**

రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తో సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్, లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ హైదరాబాద్ రాజ్ భవన్ లో ఈ రోజు సమావేశం అయ్యారు. రాష్ట్ర పాలనా వ్యవస్థ, భారత్ సైన్యం మధ్య ఉన్న సమన్వయం గురించి లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ ప్రస్తావించారు. సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఇటీవలి రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల పట్ల మాజీ సైనికుల సంఘం తరపున జనరల్ ఆఫీసర్ గవర్నర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

**PN**

----------------------------

**NISA**

హైదరాబాద్ హాకీంపేట్ జాతీయ పారిశ్రామిక భద్రత ఆకాడమీ NISAలో 17వ బ్యాచ్ ఏసీ/ఈఎక్స్ ఎల్ఐసీఈ, 8వ బ్యాచ్ సబ్ ఇన్ స్పెక్టర్/ ఎక్స్ క్యూటివ్ ఎక్స్ సర్వీస్ మేన్ ట్రైనీల పాసింగ్ ఔట్ పరేడ్ జరిగింది. జాతీయ స్థాయి విపత్తు నిర్వహణ సవాళ్లను ఎదుర్కొనేందుకు అవసరమైన ప్రత్యేక శిక్షిత బృందాలను అభివృద్ధి చేయడంలో ఈ అకాడమీ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ కవాతులో నిసా ఇన్ స్పెక్టర్ జనరల్, డైరెక్టర్ సునీల్ ఇమాన్యూయేల్ ముఖ్య అథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధైర్యం, సాహసంతో, వృత్తి పరమైన

నైపుణ్యంతో సవాళ్లను ఎదుర్కోవాలని శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులకు సూచించారు.

**PN**

------------------------------

**TTD CHAIRMAN**

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి చైర్మన్ గా బొల్లినేని రాజగోపాల్ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. తిరుమలలో స్వర్ణ మండపంలో ఆయనతో పాటు 17 మంది సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. వీరి చేత కార్యనిర్వాహణ అధికారి శ్యామలరావు ప్రమాణ స్వీకారం చేయించారు. దేవాదాయ కమిషనర్ సత్యనారాయణ ఎక్స్ అఫీసియో సభ్యుడిగా బాధ్యతలు చేపట్టారు.

**DESK**

------------------------

**దానం నాగేందర్**

ఖైరతాబాదు నియోజగవర్గంలో.. 15 మంది లబ్దిదారులకు  CMRF చెక్కులను ఖైరతాబాద్ శాసన సభ్యులు దానం నాగేందర్ అందచేశారు.ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎంతోమందికి మేలు జరుగుతోందని అన్నారు. ఆన్లైన్లో అప్లై చేసిన రోజు నుండి మూడు నెలలలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

**(HYD -PTC)**

----------------------------